# వంతెనపై రిక్షా

## యస్. నాగేశ్వరరావు

ఉద్యోగంకోసం బెజవాడ వచ్చిన నాకు అది దొరకటం దుర్లభమైపోయింది. తెచ్చిన నాలుగు డబ్బుల్నీ జీవితపు కాల్షీట్లు పంచుకుంటున్నై. టెలిఫోన్ డయల్ చక్రంలాగ మళ్ళీ సొంతవూరికే చేరాల్సి వచ్చేటట్లుంది. ఆరోజు సాయంత్రం ఉతక్కుండా రెండుసార్లు యిస్త్రీ చేసిన లినెన్ పాంటు, సొంతంగా ఫెక్ట్లైటు చేసిన లాంక్లాతు చొక్కా వేసి, రూముకి తాళం వేయబోతున్నా.

తెల్లతెల్లగా ఉన్న ఆకాశం క్షణంలో నల్లటి మబ్బుల్తో నిండిపోయింది మనుష్ుల్ని అనుసరించే నీడలు, మరికొందరికి మార్గంచూపే నీడలు ఫేడౌట్ అయిపోయినై. అప్పటివరకు కాంతిని చూసి కళ్ళు కెమెరాలు పెద్దవికావటం మొదలుపెట్టినై.

ఆరోజు అమ్మా నాన్నా వద్దంటున్నా, ఉన్న ఊళ్ళో ఉద్యోగం చేయకుండా, బెజవాడ వచ్చేస్తున్నప్పటి వాతావరణం ఫ్లాష్‌బాక్‌లాగ ఫీలయ్యాను.

తాళంవేసి బయటికి వచ్చా. రోడ్డు మీద పోయే ప్రతివాడి ముఖంలో ఏదో చెప్పరాని బాధను గమనించా. ప్రతి దుకాణం అమ్మకంలేక ఆవలిస్తోంది.

బెజవాడ వచ్చి యీ నెల్లాళ్ళు తిరిగి తిరిగి ఎక్కడా ఉద్యోగం దొరక్క బాధపడుతున్న నా జీవితం—పడుతున్న జలపాతంక్రింద కట్టివేయబడ్డ చిన్న పడవో లేక ఆహారంకోసం ఎదురుచూస్తూ చలించలేక చలిస్తున్న కొండచిలువో—అయిపోయింది.

హోటల్లో కాఫీ త్రాగి (నో టిఫిన్) లేని డబ్బులు చెల్లిస్తున్న సమయం. కాంటరు పెదవులమీద చిరునవ్వు

అది నా జీవితంలో లభిస్తుందా అని తెలియకుండానే నవ్వా అది ఎదుటి అద్దం విసిరికొట్టిందాకా నాకు తెలియలా.

సరే ఏమైతే నేంది, సినిమాకు పోదామని మనస్సు రింగ్ చేసింది బుద్ధి రిసీవ్ చేసింది. మెదడు స్విచ్ వేసింది రిక్షావాణ్ణి పిలిచా. సినిమాహాలు దగ్గరకైతే మూడణాలు తీసుకుంటాడని దానికతల పెట్రోల్ బంకు దగ్గర కంటన్నా. పావలా అన్నాడు. లేదు వేసన్నా. ఎంతకైనా ఒప్పుకోమని వాడిలో ఏదో ఆకలిబాంబు గదమాయించింది. సరే నన్నాడు.

నేను సీట్ మడతలాలువద్దకు ఉద్యోగంకోసమై పోయినప్పుడు 40 రూపాయలిస్తా నన్నాడు. పని పెద్దగా ఉండదన్నాడు - తరువాత ఎట్లాగైనా ఉపయోగించవచ్చుగా—కాని నేను 70 కోరా. లాభం లేదన్నాడు. నేను అతణ్ణి రక్తమాంసాల్ని, పిండిపీల్చేవాడిలా భావించా. నాకూ రిక్షావాడికీ ఎక్కడ భేదం?

రిక్షా డౌన్లో గబగబా వెళ్ళిపోతోంది. జీవితంకూడా యింత సులభమనుకునే వాణ్ణి కాలేజీలో ఉన్నప్పుడు.

కాని సరిగ్గా కార్నర్లో ఒంపెద్దు' బండి ముందువుంది. ట్రాఫిక్ రూల్సు ప్రకారం చచ్చినట్లు దాన్ని అనుసరించాలిసిందే. బ్రేకులు పడ్డై. అదే పరిస్థితిలో ఎత్తు (*Up*) కూడా ప్రారంభమైంది పై గ్రహాలు జీవితానికి ఎత్తు పల్లాలు విధించినట్లుగానే, క్రింద ఇంజనీర్లు రోడ్లను ఒక లెవెల్లో పోసీయరే!

అసలు రిక్షావాడు డౌన్లో లాగించిన స్పీడ్‌తోనే అప్ గెలవాలనుకున్నాడు. కాని ఒంపెద్దు...!

నేను కొంత సంపాయించి, కూడబెట్టి దాంతో జీవిత శేషాన్ని *Morris Minor* లో గడుపుదామనుకునేవాణ్ణి మరి.

రిక్షావాలా ఎత్తు ఎక్కించాలని తన పిక్కబలం రిక్షా పెడల్సుమీద చూపాడు. లేచి కాళ్ళమీద తన్నిపట్టి తన బరువునంతా ఒక్కొక్క పెడల్ మీద వదేస్తున్నాడు. కాని లాభం లేకపోయింది. చచ్చినట్లు దిగి తోయాల్సిందే.

ఏదో అవాంతరాల్లో జీవితం కూడా యిలానే తయారై పళ్ళబిగువుతో సంసారాన్ని అప్పుల బాధతో లాగవలసిన రోజులు ఎదుట పిశాచ నృత్యం ప్రారంభించినై

రిక్షావాడు దిగి తోస్తున్నాడు...

నేనూ అదేపని చేయాలా......!

★


ప్రఖ్యాత ఫ్రెంచి నవలాకారుడు

విక్టర్ హ్యూగో రచించిన

★ ఘంటారావం ★

నవలకు పుస్తకరూపంలో తెనుగు అనువాదం

అనువాదకులు : సూరంపూడి సీతారామ్

వెల రు. 1-8-0 పోస్టుఖర్చులు ప్రత్యేకము

ఆంధ్ర గ్రంథ మాల, మద్రాసు-1.



మీ అదృష్టమును పరీక్షించుకొను తరుణము

ఐరిష్ కేంబ్రిడ్జి షైరు స్వీప్

సుమారు 8,000/-ల ప్రైజులు — రు. 6,60,000/-ల నుండి రు. 140/-ల వరకు, టిక్కెట్టు 1-కి రు. 13-12-0 ఆరు టిక్కెట్లు రు. 70/-లు

షేరు టిక్కెట్టు రు. 3-12-0

ఇండియానుండి ఐర్లెండుకు పంపు ఆఖరు తేది: 15-9-54

డ్రాయింగు తేదీ 21, 22-10-54 — రేసు తేది 27-10-54;

త్వరపడి కొననిచో ఆశాభంగము తప్పదు. సొమ్ము పంపనిదే టిక్కెట్లు పంపబడవు. వివరములకు: రు. 0-2-0 పోస్టు బిళ్ళలు పంపవలెను.

ఏజెంట్లు: శంకర కుటీరం, మచిలీపట్నం.